# బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి



కోనరావుపేటలో ఓపెన్ జిమ్‌కు భూమిపూజ చేస్తున్న వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబు

- ప్రజల చెంతకే వైద్య సేవలు
- వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబు
- కోనరావుపేటలో అభివృద్ధి పనుల ప్రారంభం

కోనరావుపేట, జూన్ 19: సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సమగ్రాభివృద్ధి జరుగుతున్నదని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో రూ.3లక్షలతో ఓపెన్ జిమ్, రూ.30 లక్షలతో కల్వర్టు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం గ్రామంలో రూ.3 లక్షలతో 200వ శుద్ధ జలకేంద్రం, రూ.20 లక్షలతో పల్లె దవాఖానను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత గణనీయమైన అభివృద్ధి సాధించుకున్నామన్నారు. విద్య, వైద్యంతో పాటు అన్ని రంగాల్లో సమూల మార్పులు వచ్చాయని చెప్పారు. ప్రజల చెంతకే వైద్య సేవలు వచ్చినట్లు తెలిపారు. జూలైలో గృహ లక్ష్మి పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని చెప్పారు. ఇందులో భాగంగా ఇల్లు లేని వాళ్లకు రూ.3 లక్షలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈప్రాంతంలోని ప్రతి ఎకరాకు సాగునీరందించేందుకు మల్కపేట రిజర్వాయర్ సిద్ధమైందన్నారు. ఇటీవలే ట్రయల్ రన్ కూడా విజయవంతమైందని గుర్తు చేశారు. త్వరలోనే సీఎం కేసీఆర్ మల్కపేట ప్రాజెక్టును ప్రారంభిస్తారని వెల్లడించారు. మండల కేంద్రంలో రూ.50లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ అవరణలో విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఇక్కడ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, డీఎంహెచ్‌వో సుమన్‌మోహన్‌రావు, ఎంపీడీవో రామకృష్ణ, డీఈ భూమేశ్వర్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గోపు పరశురాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు గోగు ప్రతాపరెడ్డి, సర్పంచ్ పోకల రేఖ, ఎంపీటీసీ చారి, ప్రిన్సిపాళ్లు కంకణాల సాగర్, ఇందిర, వైద్యాధికారి వేణుమాధవ్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### విద్యా ఉత్సవాలకు ఆహ్వానం

వేములవాడ, జూన్ 19: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యాశాఖ వేడుకలకు హాజరుకావాలని కోరుతూ ఎమ్మెల్యే రమేశ్ బాబుకు సంగీత నిలయంలో సోమవారం జిల్లా విద్యాధికారులు ఆహ్వాన పత్రికను అందజేశారు. విద్యా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి రమేశ్ తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బన్నాజీ, సెక్టోరల్ అధికారి విద్యాసాగర్, ఉపాధ్యాయుడు బాల్ రెడ్డి, సీఆర్పీలు ఆకుల శ్రీనివాస్, నగేశ్ ఉన్నారు.

## నూకలమర్రికి బస్సు సౌకర్యం



నూకలమర్రిలో బస్సుకు పూజలు చేస్తున్న సర్పంచ్ తిరుపతి

వేములవాడ రూరల్, జూన్ 19 : వేములవాడ రూరల్ మండలం నూకలమర్రికి బస్సు సౌకర్యం కల్పించినట్లు సర్పంచ్ పెండ్యాల తిరుపతి పేర్కొన్నారు. గతంలో నూకలమర్రి మీదుగా జగిత్యాల వరకు బస్సు నడిచేదన్నారు. వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్ మురళీకృష్ణను కలిసి వినతిపత్రం అందజేయగా ఎమ్మెల్యే రమేశ్‌బాబు సహకారంతో బస్సును కేటాయించారన్నారు. సోమవారం గ్రామానికి బస్సు రాగా పూజలు చేసి ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో నాయకులు రాములు, తిరుపతి, ఆనంద్, పరశురాం, సురేశ్, శంకర్, అంజనీకుమార్, శ్రీనివాస్, దేవరాజు, బాపురెడ్డి, సుమన్, ప్రసాద్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

రుద్రంగి, జూన్ 19: మండల కేంద్రానికి చెందిన ఏలేశ్వరం లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆ కుటుంబాన్ని వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి సోమవారం పరామర్శించారు. ఇక్కడ నాయకులు తర్రె మనోహర్, కేసీరెడ్డి నర్సారెడ్డి, దయ్యాల కమలాకర్, దయ్యాల నారాయణ, కొడగంటి శ్యామ్, గుగ్గిళ్ల శ్రీనివాస్, మీసాల సుమన్, బోయిని మహేందర్, ప్రేమ్, అనిల్, సంజీవ్, మహేశ్ ఉన్నారు. రుద్రంగి మండల కేంద్రానికి చెందిన దాసరి అంజవ్వ రెండు రోజుల క్రితం ఆవు దాడి చేసిన ఘటనలో తీవ్రగాయాలై చికిత్స పొందుతూ ఆదివారం మరణించింది. అంజవ్వ కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య సోమవారం పరామర్శించారు. అంజవ్వకు భర్త గంగారాం, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు జడ్పీటీసీ గట్ల మీనయ్య రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. కోఆప్షన్ సభ్యురాలు జమీలాబేగం, నాయకులు గంగం మహేశ్, దయ్యాల కమలాకర్, చెప్యాల గణేశ్, పాల నర్సయ్య ఉన్నారు.

### బీఆర్ఎస్ కార్యకర్తకు ఏనుగు మనోహర్‌రెడ్డి..

వేములవాడ రూరల్, జూన్ 19 : వేములవాడ మున్సిపల్ పరిధిలోని కాశయపల్లికి చెందిన గొస్కుల వేణు రోడ్డు ప్రమాదంలో గాయపడగా బీఆర్ఎస్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు మహేశ్, భగవాన్, ప్రశాంత్, పవన్, రాజు, అరవింద్ ఉన్నారు.

## రాజన్న ఆలయంలో రద్దీ

వేములవాడ టౌన్,జూన్ 19 : వేములవాడ శ్రీపార్వతీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీగా నెలకొంది. కోడె, కల్యాణ, తలనీలాల మొక్కులు, చండీహోమాలు, సత్యనారాయణవ్రతాలు నిర్వహించుకున్నారు. రాజన్నను 8 వేలకుపైగా భక్తులు దర్శించుకున్నారని, రూ.9 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

## కేక్ కోసి, స్వీట్లు పంచి..

రుద్రంగి, జూన్ 19: రుద్రంగి జడ్పీటీసీ గట్ల మీనయ్య జన్మదిన వేడుకలు సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి, ఎంపీపీ గంగం స్వరూపారాణి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ కంటె రెడ్డి, నాయకులు జడ్పీటీసీ గట్ల మీనయ్యకు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. ఇక్కడ సర్పంచ్ తర్రె ప్రభలత, కోఆప్షన్ సభ్యురాలు జమీలాబేగం, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు గంగం మహేశ్, చెప్యాల గణేశ్, దయ్యాల నారాయణ, కేసీరెడ్డి నర్సారెడ్డి, బండారి నర్సయ్య, కొడగంటి శ్యామ్, మోతె నర్సయ్య, ఉప్పులూటి గణేశ్, పూదరి శ్రీనివాస్, అల్లూరి లచ్చిరెడ్డి, యాదయ్య, పాల నర్సయ్య పాల్గొన్నారు.



జడ్పీటీసీ గట్ల మీనయ్య జన్మదిన వేడుకలో పాల్గొన్న నాయకులు

# ఘనంగా హరిత మహోత్సవం

- ఊరూరా మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, అధికారులు, నాయకులు



రుద్రంగి నర్సరీలో పెంచుతున్న మొక్కల వివరాలు తెలుపుతున్న అధికారులు



వేములవాడ రూరల్: సంకెపల్లిలో హరితోత్సవంలో పాల్గొన్న జడ్పీటీసీ, ఎంపీపీ, విద్యార్థులు

వేములవాడ రూరల్, జూన్ 19 : వేములవాడ, వేములవాడ రూరల్ మండలాల్లో సోమవారం హరితదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంకెపల్లిలో ఎంపీపీ బూర వజ్రమ్మ, జడ్పీటీసీ మ్యాకల రవి, సర్పంచ్ సునీత, ఎంపీడీవో శ్రీధర్ హరితోత్సవ ర్యాలీ చేపట్టారు. మర్రిపల్లిలో ఎంపీపీ బండ మల్లేశం, ఎంపీడీవో రాంరెడ్డి, సూపరింటెండెంట్ రమేశ్ పాల్గొన్నారు. తెలంగాణను పచ్చదనంతో నింపిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు ఊరడి రాంరెడ్డి, వెంకటరమణ, తిరుపతి, ఎంపీటీసీ తిరుపతి, ఉపసర్పంచ్ దశరథరెడ్డి, శ్రీనివాస్, ఏపీవో మల్లయ్య, టీవో తిరుపతి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### రుద్రంగిలో..

రుద్రంగి, జూన్ 19: మండల కేంద్రంలో తెలంగాణ హరితోత్సవాన్ని ఎంపీపీ గంగం స్వరూపారాణి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా జరుపుకొన్నారు. నర్సరీలో పెంచుతున్న మొక్కల వివరాలను ఉపాధిహామీ సిబ్బంది ప్రజాప్రతినిధులు, గ్రామస్తులకు వివరించి, ర్యాలీ తీశారు. కస్తూర్బాగాంధీ పాఠశాల, ఎస్సీ, సంక్షేమ వసతి గృహ ఆవరణలో ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, ఎంపీడీవో శంకర్, సర్పంచులు తర్రె ప్రభలత, ఏ మానస, మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ కంటె రెడ్డి, కోఆప్షన్ సభ్యురాలు జమీలా బేగం, ఉపాధిహామీ అధికారులు ధనుంజయ్, అశ్విని, నాయకులు గంగం మహేశ్ తర్రె మరోహర్, చెప్యాల గణేశ్, దయ్యాల కమలాకర్, బండారి నర్సయ్య, దయ్యాల నారాయణ, పూదరి శ్రీనివాస్, అల్లూరి లచ్చిరెడ్డి, యాదయ్య, వెంకటేశం, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, కస్తూర్బాగాంధీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వేములవాడ రూరల్: మర్రిపల్లిలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ, జడ్పీటీసీ

### చందుర్తిలో..

చందుర్తి(రుద్రంగి), జూన్ 19: చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో సొసైటీ చెర్మన్ తిప్పని శ్రీనివాస్ ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సొసైటీ చెర్మన్ మాట్లాడుతూ వర్షాకాలంలో మొక్కలు నాటి హరితహారాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న చల్మెడ వైద్య బృందం ఇంటింటి సర్వే



ఇంటింటి సర్వేలో చల్మెడ వైద్య బృందం

రుద్రంగి, జూన్ 19: చల్మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో వైద్య బృందం సోమవారం ఇంటింటి వైద్య సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటా వైద్య బృందం తిరుగుతూ గుండె, కిడ్నీ, పక్షవాతం, కన్ను, చెవి, ముక్కు, గొంతు, దగ్గు, బీపీ, షుగర్ తదితర వ్యాధులపై సర్వే చేస్తున్నట్లు పేర్కొన్నారు. మూడు రోజుల పాటు సర్వే నిర్వహించి వారం రోజుల వ్యవధిలో చల్మెడ ఆనందరావు వైద్యవిజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి అవసరమైనవారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని గ్రామప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాడిశెట్టి ఆనందం, కేసీరెడ్డి నర్సారెడ్డి, ఉప్పులూటి గణేశ్, మోతె నర్సయ్య, పాల నర్సయ్య, అల్లూరి లచ్చిరెడ్డి పాల్గొన్నారు.